29 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 92 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## సీఐ ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 28:**



ఉమ్మడి జైనథ్ మండలం సీఐ సాయినాథ్ ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. డొలారా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీఐ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆస్పత్రికి వెళ్లి సీఐ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీఐతో పాటు గాయపడ్డ డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారులి

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలి

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ నిలవాలి
- క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో మనవైపే చూడాలి
- గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు
- అన్ని రకాల వసతులు, బడ్జెట్ కేటాయింపులకు సిద్ధం
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశంలో సిఎం రేవంత్






## కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్

**కామారెడ్డి వెలుతురు 28 ఆగస్ట్ 2025:**

కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

## గోదావరి జలాల తరలింపులో

# శ్రీపాద కీలకం

- భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం
- పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి
- విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు
- వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన
- తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశం

- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

**గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.**





**పెద్దపల్లి,ఆగస్టు 28( వెలుతురు):** స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి

- వరద బాధితులను ఆదుకుంటాం
- పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం
- కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు
- వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి
- ఏరియల్ సర్వే అనంతనంరం మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ– సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై నిరంతర సమీక్ష

- భారీగా నష్టపోయిన జిల్లాకు అదనంగా నిధులు
- యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యం పునరుద్ధరణ
- శవాలపై చిల్లర ఏరుకొనేలా బిఆర్ఎస్ వ్యవహారం
- రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

- వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత,
- రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు

**సిరిసిల్ల,ఆగస్టు 28( వెలుతురు):** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి



## ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి

- జనాభా తగ్గకుండా కాపాడుకోవాలి,
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ,ఆగస్ట్28( వెలుతురు):** ప్రతి భారతీయ జంటకు ముగ్గురు పిల్లలు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ప్రతి మహిళకు 2.1 మంది పిల్లలు అనే ప్రత్యామ్నాయ జనన రేటును ఆయన వెల్లడించారు. గురువారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో జనాభా అంశంపై మాట్లాడారు. మూడు కంటే తక్కువ జనన రేటు ఉన్న సమాజాలు

## వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

- నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి
- సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన



**హైదరాబాద్,ఆగస్ట్28( వెలుతురు):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక

## బిజెపితో జగన్ అక్రమ పొత్తు



- మైనార్టీలను మోసం చేస్తున్న బిజెపి, వైసిపి
- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

**విజయవాడ,ఆగస్ట్28( వెలుతురు):** వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ బీజేపీకి దత్తపుత్రుడని విమర్శించారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏపీసీసీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా షర్మిల పాల్గొని మాట్లాడారు. సెక్యులర్ పార్టీ ముసుగులో మైనారిటీలను టీడీపీ, వైసీపీలు మోసం చేస్తున్నాయని

## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

- మరో రెండ్రోజులు వర్షాలకు ఛాన్స్



## ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

- కుబుంబ వివరాలు..పథకాల నమోదు
- అందరికీ లబ్ది కలిగేలా పథకాల రీ డిజైన్
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 28( వెలుతురు):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ



## కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్

మంత్రి సీతక్క ఆదేశాలు:

ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి. లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి. నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి. విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి. గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి. వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి. వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై నిరంతర సమీక్ష

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరద పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొద్ది సమయంలోనే ముఖ్యంగా మెదక్, కామారెడ్డి ఆదిలాబాద్ జిల్లాల్లో కనీవినీ ఎరుగని రీతిలో వర్షపాతం నమోదైందన్నారు. అయినా కూడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం వీలైనంత మేరకు తగ్గించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచే పరిస్థితిని సమీక్షించామని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్నవారికి డ్రోన్ల ద్వారా ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని గ్రామం వద్ద బుధవారం నాడు మానేరు వాగు వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని హెలికాప్టర్ ద్వారా రక్షించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వారం రోజుల క్రితమే కోటి రూపాయిల చొప్పున నిధులు విడుదల చేశామని, ప్రస్తుతం అతి భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న జిల్లాలకు అదనంగా ఎన్ని నిధులైనా మంజూరు చేస్తామని తెలిపారు. భారీ వర్షాలతో స్తంభించిన జాతీయ రహదారితోపాటు పంచాయితీరాజ్, ఆర్ &బి రోడ్లను క్లియర్ చేశామని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. పలు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలకు రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయని వీటిని వెంటనే పునరుద్ధరించేలా ఆదేశించామన్నారు. జిల్లాల్లో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చిత్తశుద్ధితో 24x7 పనిచేస్తున్నాయని తెలిపారు. గురువారం నాడు విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. అలాగే మెదక్ కామారెడ్డి సిరిసిల్ల నిర్మల్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రాత్రుల వరదలపై ఆయా జిల్లాల యంత్రాంగంతో నిరంతరం మానిటరింగ్ చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. వర్షాలతో చనిపోయిన వారి కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వర్ష బీభత్సం దృష్ట్యా ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు పని చేస్తున్నాయని, అవసరాన్ని బట్టి హెలికాప్టర్ల ద్వారా బాధితులను ఆదుకోవాలని సిద్ధం చేశామని వివరించారు. కూలి పోయిన ఇండ్లు, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి ప్రకటించారు. ఒక్క మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం ఒక గంట వ్యవధిలో 700 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నీటి వనరులు పూర్తిగా నిండిపోయాయని, వాటి నుంచి ఉధృతంగా నీరు బయటకు వెళ్లడంతో గట్లు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని కలిగించిందని వివరించారు.మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని తండాలు మరీ ఎక్కువగా వర్ష బీభత్సాన్ని గురయ్యాయని, ఈ తండాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు వీలైనంత త్వరగా కల్పించేలా అధికారులను ఆదేశించామన్నారు. వర్షాల తర్వాత వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖకు సూచించామన్నారు. రాష్ట్రంలో ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. ప్రతిపక్షనేత బి.ఆర్. ఎస్ రాజకీయ లబ్ధికోసం మాట్లాడం సరికాదన్నారు. వారి పాలనలో వరదలొస్తే నాడు ఏం చేశారో.. నేడు ఏం జరుగుతుందో కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని అన్నారు. శవాల మీద చిల్లర ఏరుకునే వ్యవహారం చేయవద్దని, ఉపయుక్తమైన సలహాలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కేటీఆర్ పర్యటన

సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షలా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే వాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడో తిరుగుతున్నాయే తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించుకున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్లను పంపలేదు. చివరకు ఇవాళ నర్సాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయారు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

## ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి

నెమ్మదిగా అంతరించిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారని భగవత్ అన్నారు. కాపున, మూడు కంటే ఎక్కువ జనన రేటును కొనసాగించాలని, ఇది అన్ని దేశాలలో జరుగుతోందని మోహన్ భగవత్ అన్నారు. సరైన వయస్సులో వివాహం చేసుకుని, ముగ్గురు పిల్లలను కనడం వల్ల తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇళ్లలోని పిల్లలు చక్కని నడవడిక నేర్చుకుంటారు. భవిష్యత్తులో వారి కుటుంబ జీవితంలో ఎటువంటి ఆటంకాలు ఉండవు. వైద్యులు చెప్పింది ఇదే... మన దేశ జనాభా 2.1 జనన రేటును సిఫార్సు చేస్తోంది. ప్రతి భారతీయ జంట, దేశ ప్రయోజనాల దృష్ట్యా ముగ్గురు పిల్లలను కనడానికి ప్రయత్నించాలని అయితే, దీనిలో ఒక అందోళనకరమైన అంశం ఉంది. జనాభా ఒక వరం కావచ్చు లేదా భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం పెట్టాలి. అందుకే జనాభా విధానం ఉంది. కాపున, జనాభా నియంత్రణలో ఉండేలా చూసుకోవడానికి అదే సమయంలో తగినంతగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువ మంది ఉండకూడదు. వారి పెంపకం సరిగ్గా ఉండేలా చూసుకోవడానికి ఇది అందరూ అంగీకరించాల్సిన విషయం అని అన్నారు.

## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

హైదరాబాద్,ఆగస్టు 28( వెలుతురు):

వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఒడిశా, వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ఆవర్తనం రానున్న 24 గంటల్లో అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే తూర్పు ఆగ్నేయ దిశ నుంచి ఈశాన్య బంగాళాఖాతం వరకు వృత్తాకార పవన ద్రోణి కొనసాగుతోందని వెల్లడించింది. సిద్దిపేటలోని శ్రీనగర్ కాలనీ వరద నీటిలో మునిగిపోయింది. రోడ్లపై నుంచి నీరు ఉధృతంగా పారుతుండగా, పలు ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు కాలనీలో నిలిచిపోయిన నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు. వాతావరణ శాఖ తాజా హెచ్చరిక ప్రకారం, మరో మూడు రోజులపాటు- తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అనేక జిల్లాలు మళ్లీ వర్ష బీభత్సాన్ని ఎదుర్కొనే అవకాశముందని అధికారులు తెలిపారు. తెలంగాణలో వర్షాల ప్రభావం కొనసాగుతూనే ఉంది. అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు- అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలి

హైదరాబాద్,ఆగస్ట28( వెలుతురు):

క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ- సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ- రంగంలో ఉండాలనికోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశంకల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, - ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సమితీలు ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిబింబించేలా హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంలో పోల్చితే 16రెట్లు-బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు- ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు- చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు-, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు- కల్పించామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభనియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీలోఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకుఅంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకుతగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించ చాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలోపాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతిక్రీడకుపల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ఆధాని ఫౌండేషన్ శతాధాని మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని... అప్పుడు మెరుగైన క్రీడాకారులు ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్ట్ కోర్సులను క్రీడా యూనివర్సిటీలోప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హబ్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. విశ్వ సముద్రఫౌండేషన్ చింతా శశిధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి అవసరమైనసామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితే మరింత మెరుగైన ఫలితాలువస్తాయన్నారు. క్రీడా నిర్వాహకులు బియ్యాల పాపారావు మాట్లాడుతూ ఐఐటీ- ప్రొఫెసర్లు మాదిరి స్పోర్ట్స్ యూనివర్సిటీలో కోచ్‌లు ఉండాలన్నారు. ఫుట్ బాల్ టీ-మ్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్టేడియాలు, క్రీడా సామగ్రి అందుబాటు-లో ఉంటే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇంగ్లాండ్‌లో ప్రతిఆటకు లీగ్స్ ఉంటాయని...అలాగే మన దగ్గర ప్రతిఆటకు లీగ్స్ ఉండాలన్నారు. ప్రముఖ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న స్టేడియాలను మెరుగ్గా వినియోగించుకోవాలని, వాటి నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వప్రత్యేక ముఖ్య కార్యదర్శిజయేశ్‌రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- ఛైర్మన్‌శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అతికుండపోతగా కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్ల నింపితే గ్రామాలే కొట్టుకుపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ ఆనారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డీఎస్ఏ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశా మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### వరద బాధితులను ఆదుకుంటాం

వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేది కలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు-వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేటలో ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదన లు సిద్ధం చేయాలని అధికారు లను ఆదేశించా రు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయి న వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగిన ప్రకృతి విపత్తుని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆదు కుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

### భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు- ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటు-లో ఉంచుకోవడంతో పాటు- అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు- చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థ సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బిజెపితో జగన్ అక్రమ పొత్తు

ఆరోపించారు. మైనారిటీ-ల ప్రయోజనాలు దెబ్బతీసే అన్ని బిల్లులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ కొడుకు అయ్యి ఉండి ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు జగన్ మద్దతు ఇవ్వడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలు మైనారిటీ-లను ఉద్ధరించింది శూన్యమని విమర్శించారు ఏపీసీసీ షర్మిల.గత పదేళ్లుగా ఇచ్చిన ఒక్క హామీని కూడా మోదీ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు మైనారిటీ-లకు పెద్ద ద్రోహులేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని మోసం చేశారని పొలిటికల్ కామెంట్స్ చేశారు షర్మిల. మతతత్వ బీజేపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదని ఆరోపించారు. మైనారిటీ-హక్కుల పట్ల బీజేపీకి విలువ లేదని విమర్శించారు. హిందూ - ముస్లిం భాయి భాయి అనేది కాంగ్రెస్ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. హిందూ - ముస్లిం, క్రిస్టియన్ మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ సిద్ధాంతమని విమర్శించారు. చిచ్చు పెట్టి-ఆ మంటల్లో చలి కాచుకోవడం బీజేపీ సిద్ధాంతమని ఎద్దేవా చేశారు. మతం పేరుతో, విభజన పేరుతో బీజేపీ మంటలు పెడుతోందని ధ్వజమెత్తారు. మతాలుగా ఈ దేశాన్ని బీజేపీ విభజిస్తోందని ఆక్షేపించారు వైఎస్ షర్మిల. ముస్లిం చట్టాల్లో బీజేపీ వేలు పెడుతోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. సీఏఏ, వక్ఫ్ బోర్డు సవరణ, ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం లాంటి వివాదాలతో ముస్లిం మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారని ఫైర్ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో బ్రిటిషర్.. విభజించు పాలించు లాంటి బ్రిటీ-ష్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. మణిపూర్, గోద్రా అల్లర్లు ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో టీ-డీపీ, జనసేన, వైసీపీలు పూర్తిగా బీజేపీ పార్టీలేనని విమర్శించారు.

45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. టీడీపీ, జనసేన ఐదేళ్ల కాలం అని విమర్శించారు వైఎస్ షర్మిల. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని, మైనారిటీ- సబ్ ప్లాన్ అని, ముస్లిం నిరుద్యోగులకు రూ. 5 లక్షల సహాయమని, వడ్డీ లేని రుణాలని మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో మైనారిటీ-ల హక్కులు కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఉద్ఘాటించారు. ముస్లింలు, క్రిస్టియన్లు కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని.. వారి నమ్మకాన్ని మనం నిలబెట్టు-కోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు- బ్యాంక్ మళ్లీ తిరిగి తమకు వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని షర్మిల పిలుపునిచ్చారు.

## వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి



నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాల అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికతో పాటు-జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖకు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుం-బాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్నీ వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.



వినాయక చవితి సందర్భంగా కరీంనగర్ లోని శ్రీ మహా శక్తి దేవాలయం లో పూజ లో పాల్గొన్న కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.
**కరీంనగర్ వెలుతురు 28:**

# ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి..

- రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి.



**మెదక్ వెలుతురు 28 ఆగస్టు 2025:**
జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి భారీ వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్



రాహుల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రి వర్యులు స్వాగతం తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు. మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక గంట పాటు సాగినన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి పర్యటన సాయంత్రం ఐదు 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అధికారులతో సమీక్షించిన అనంతరం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు. భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. చివరగా ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆపదొస్తే అండగా అందరికీ అమ్మలా రాధికా సేవలు!




**ఎంతోమంది ఆపదలను తీరిస్తూ అనాథలకు అండగా నిలుస్తూ సేవలు చేస్తున్న మనసున్న మహిళామూర్తి రాధికా, గత కొన్ని ఏండ్లుగా రాధికా ఎంతోమందికి అమ్మగా అన్నీ తానై చూసుకుంటున్నారు. ఏ అవసరం ఉన్నా, నేను మీకు అండగా ఉన్నాను అంటూ భయపడకండని భరోసానిస్తూ పేద ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపుతున్నారు తన సొంత ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఆమె సేవలు యావత్ తెలుగు రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.**

రాధికా ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సమాజంలో ఎవరూ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొవద్దు అంటూ అనుక్షణ పరితపిస్తున్నారు. ఆసుపత్రి సమస్య ఉంటే స్పందిస్తారు. ఆకలికేకలకు అండగా నిలుస్తారు. జీవితంలో ఎదగాలన్న ఆశ ఉండి పేదరికమే అడ్డువస్తుందంటే ఆమె అమ్మలా ఆదరిస్తారు రాధికా. సామాన్య




మనుషులందిరికీ సేవ అందిస్తున్న ఒక అసామాన్యురాలు. మానవ సేవనే మాధవ సేవ అంటారు. ఆ మాటలను నిజం చేస్తున్నారు రాధికా. ఆమె సేవకు యావత్ సమాజం సలాం చేస్తోంది. ఎంతోమంది పిల్లలకు అమ్మలా అండగా ఉంటున్నారు. ఆపద ఉందంటే రాధికా అరక్షణం కూడా ఆలోచించకుండా సేవ చేసేందుకు పరితపిస్తారు. హైదరాబాద్ ప్రాంతంలోనే కాకుండా యావత్ రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల ఎక్కడ ఎవరు ఇబ్బంది పడుతున్నారని తెలిసినా ఆమె గుండె స్పందిస్తుంది. ఆమె పుట్టినరోజు సందర్భంగా కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని యోచన చేయడం చాలా గొప్ప విషయం. రాధికా మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్న.






**సాగర్ వనపర్తి,**

# ఆత్మజ్ఞానం -మానవ జీవిత పరమార్ధం

మనిషి జీవితమంతా ఒక గమ్యం కోసం సాగుతుంది. పుట్టుక నుంచి మరణం వరకు మనం అన్వేషించే దారిలో ఆనందం, సంతోషం, విజయాలు, సంపద, పేరు ప్రతిష్టలన్నీ వస్తాయి, పోతాయి. కానీ ఇవన్నీ ఆశాశ్వతం అయినవి. శాశ్వతానందాన్ని ఇవ్వలేవు. ఆ శాశ్వతానందానికి మూలం ఆత్మజ్ఞానం.

### 1. ఆత్మజ్ఞానం అంటే ఏమిటి?

ఆత్మజ్ఞానం అనగా మనం శరీరం కాదని, మనసు కాదని, భావోద్వేగాలు కాదని తెలుసుకోవడం. ఈ శరీర, మనసు, ఇంద్రియాలకతీతమైన నిజమైన “నేను” – ఆత్మ అని తెలుసుకోవడమే ఆత్మజ్ఞానం.
భగవద్గీత చెబుతుంది:
“న జాయతే మ్రియతే వా కదాచిత్” – ఆత్మకు పుట్టుక లేదు, మరణం లేదు. అది నిత్యము, శుద్ధము, స్వరూపానందమయము.

### 2. మానవజీవితం యొక్క పరమార్ధం

మనిషి పుట్టుక వ్యర్థం కాదు. జంతువుల లాగా తినటం, నిద్రపోవటం, సంతానోత్పత్తి, భయం అనేవి మాత్రమే కాకుండా, ఉన్నతమైన లక్ష్యం ఉంది. ఆ లక్ష్యం – ఆత్మసాక్షాత్కారం.
ధర్మార్థకామమోక్షాలు మానవ జీవనంలో నాలుగు పురుషార్థాలు. వీటిలో చివరి మరియు పరమమైనది మోక్షం.
మోక్షం అంటే జననమరణ చక్రం నుండి విముక్తి, బ్రహ్మానందంలో లీనమవ్వడం.

### 3. ఆత్మజ్ఞానం వల్ల లభించే ఫలితాలు

1. శాంతి – లోకసుఖం తాత్కాలికం, కానీ ఆత్మజ్ఞానం ద్వారా శాశ్వతశాంతి వస్తుంది.
2. నిర్భయం – మరణం భయం తొలగిపోతుంది, ఎందుకంటే ఆత్మ అమృతమని తెలుసుకుంటాడు.
3. సమత్వం సుఖంలోనూ, దుఃఖంలోనూ సమంగా ఉండగలడు.
4. ప్రేమ, కరుణ – అన్ని జీవులు ఆత్మస్వరూపమేనని గ్రహించి, సర్వజనానికీ ప్రేమతో, దయతో ఉంటాడు.

### 4. ఆత్మజ్ఞానం పొందే మార్గాలు

జ్ఞానయోగం –శ్రవణం, మననం, నిదిధ్యాసనం ద్వారా ఉపనిషత్తుల సత్యాన్ని గ్రహించడం.
భక్తియోగం – భగవంతుని అనుసంధానం ద్వారా ఆత్మలోని దివ్యత్వాన్ని అనుభవించడం.
కర్మయోగం – ఫలాన్నికోరని నిష్కామకర్మ ద్వారా మనసు శుద్ధి.
ధ్యానయోగం – అంతరంగాన్ని కేంద్రీకరించి, ఆత్మస్వరూపంలో లీనమవ్వడం.

### 5. ముగింపు

మనిషి జీవితంలో సంపదలు, విజయాలు, సంబంధాలు అన్నీ ఆశాశ్వతం... కానీ ఆత్మజ్ఞానం పొందితే అది శాశ్వతమైన సంపద. అదే మానవజన్మకు ఉన్న పరమార్ధం. ఆత్మజ్ఞానం లేని జీవితం అనేదిఎన్ని వున్నా ఏమి లేని శూన్యం, ఆత్మజ్ఞానం పొందిన జీవితం అనేది సంపూర్ణం.



**పూర్ణిమ పసుమర్తి**
9848490895

# పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కు ప్రశ్నలు సంధించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్

## పీసీసీ చీఫ్ తమ ప్రశ్నలకు జవాబు చెప్పాలంటూ పత్రికా ప్రకటన విడుదల...

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

**ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ సంధించిన ప్రశ్నలు ఇవే...**




1. మీ రాజకీయ జీవితంలో ఇప్పటివరకు మీరు కనీసం వార్డ్ మెంబర్ గానైనా గెలిచారా?
2. 1994లో డిచ్ పల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి డిపాజిట్ కోల్పోయిన మాట వాస్తవం కాదా?
3. 2014లో నిజామాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసిన మీరు నాలుగో స్థానానికే పరిమితమైన మాట వాస్తవం కాదా?
4. 2018... 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ టిక్కెట్ మీకు కేటాయిస్తే భయపడి పోటీ చేయకుండా పారిపోయిన మాట వాస్తవం కాదా?
5. దొంగ ఓట్లతో బీజేపీ ఎంపీ స్థానాలను గెలిచిందని ఆరోపిస్తున్న మీరు... వాటికి ఆధారాలు చూపించగలరా?
6. దొంగ ఓట్లతో బీజేపీ గెలిచినట్లయితే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8 ఎంపీ స్థానాలను ఏ విధంగా గెలుచుకుంది?
7. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాలను ఎట్లా గెలుచుకోగలుగుతుంది?
8. ఓట్ల చోరీ నిజమైతే తెలంగాణతోపాటు కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదా?
9. ఓట్ల చోరీ చేయాలనుకుంటే కేంద్రంలో బీజేపీ 240 స్థానాలకే ఎందుకు పరిమితమవుతుంది?
10. బీసీ రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నది నిజం కాదా?
11. బీసీ రిజర్వేషన్ బిల్లులో బీసీలకు అదనంగా 5 శాతం మాత్రమే ప్రయోజనం కలుగుతోందన్నది వాస్తవం కాదా?
12. ఏఐసీసీ ఆమోదం తెలిపిన కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు మాత్రమే కట్టబెడతామని తీర్మానం చేసింది నిజం కాదా?
13. పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ కాంగ్రెస్ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కు మీరే తూట్లు పొడుస్తున్నది నిజం కాదా?
14. బీసీ సామాజికవర్గ నేతగా పీసీసీ పగ్గాలు చేపట్టి బీసీలకే అన్యాయం చేయడం ఎంత వరకు సమంజసం?
15. పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ 6 గ్యారంటీలు, మేనిఫెస్టోలోని 420 హామీలను అమలు చేయించలేకపోవడం మీ చేతగానితనం కాదా?
16. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన అరకొర హామీల్లో ఏ ఒక్కటైనా సంపూర్ణంగా అమలు చేసినట్లు రుజువు చేయగలరా?
17. అధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ హయాంలోనే జరిగిన 2 ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ ఓడిపోయినప్పుడు మీరు ఎందుకు బాధ్యత వహించలేదు?
18. రాత్రి పూట కొద్దిసేపు నడుస్తూ జనాన్ని కలవకుండా చేసే యాత్ర ‘జనహిత యాత్ర’ ఏ విధంగా అవుతుందో సమాధానమివ్వగలరా?
19. మీరు ప్రతిరోజు మధ్యాహ్నం.. సాయంత్రం మీ గన్ మెన్లను వదిలి ఎక్కడికి వెళ్తున్నారు? గన్ మెన్లను వదిలి మీరు చేస్తున్న ఘనకార్యాలు ఏమిటి?
20. హైదరాబాద్ లోని లకిడీకాపూల్ మహాలక్ష్మి అపార్ట్మెంట్స్ లో.... స్టార్ హెూటల్ లో మీరు చేస్తున్న ఘన కార్యాలు ఏమిటి?
21. వందల కోట్ల భూములు ఉన్న మీరు దేశముఖ్ లు మీరు కదా? నక్సల్స్ కు భయపడి ఆ భూములను వదిలేసి పారిపోయింది నిజం కదా?

( ఆధ్యాత్మిక చింతన )

# పెద్దరికం సాధించాలి !

**తిరుమల,ఆగస్ట్28( వెలుతురు):**
సంతరించుకొన్న వయసును, పరిణతిని సాధించిన మనసును- కాగి చల్లారిన పాలతో పోల్చి చెబుతారు. నిప్పు సెగకు తట్టుకొని, పెళపెళ మరిగి నెమ్మదిగా చల్లారిన పాలపై మీగడ చిక్కగా పేరుకొంటుంది. అలాగే జీవితంలోని ఆటుపోట్లకు ఎదురీది, ఎన్నో అపజయాలను ఎదుర్కొని సాధించిన అమూల్యమైన అనుభవం వయసుపై దట్టంగా పేరుకొంటుంది. ఎదురుదెబ్బలు తిన్న వయసే పెద్దరికాన్ని సంతరించుకొంటుంది. దాన్ని 'గడితేరడం' అంటారు. అది అందరి విషయంలో జరగదు. కొందరినే పెద్దరికం వరిస్తుంది. తక్కినవారిని ముసలితనం ఆవరిస్తుంది. పెద్దరికం మల్లెపొదలపై ఆరేసిన పట్టుబట్ట లాంటిది. దులిపితే చాలు, పరిమళం గుప్పుమంటుంది. వారిని కదిపితే చాలు, అనుభవం అబ్బురపరుస్తుంది. మరిగి మరిగి చల్లారిన పాల మాదిరే ఏళ్ల తరబడి మనసు కోపతాపాలతో కుతకుత ఉడికి, క్రమంగా అన్నిరకాల భావోద్వేగాలు చల్లారి, ప్రశాంతంగా చిక్కబడుతుంది. జీవనయానాన్ని ముగించేలోగా వృద్ధులందరూ ఆ తరహా పరిణతిని సాధించి తీరాలి. లేకుంటే ప్రయాణం చివరి భాగంలో చీకాకులు తప్పవు. మరగకాగిన పాలకు మజ్జిగచుక్క తోడయితే అది కమ్మని పెరుగవుతుంది. ఉప్పురాయి తగిలిస్తే విరిగిపోతాయి.



# సంపాదకీయం..

# కేసుల విచారణ..తీర్పుల్లోనూ గడువు విధించాలి !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయాకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి.



ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.

# “సమానత్వ సమాజం కోసం అంబేద్కర్ కలలు ఇంకా అసంపూర్ణమే” నా...!

విద్య - సమానత్వానికి ఆయుధం అని ఆయన చెప్పిన మాట దళితులందరికీ దీపస్తంభం. విద్య లేకుంటే విముక్తి సాధ్యం కాదని ఆయన నమ్మాడు. అందుకే విద్య, ఉద్యోగం, భూమి హక్కులు - ఈ మూడింటినీ సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన అత్యవసరమని భావించాడు. 1947లో ఆయన “States and Minorities: What are Their Rights and How to Secure Them in the Constitution of Free India” అనే పత్రాన్ని రాజ్యాంగ సభకు సమర్పించారు. ఇందులో ముఖ్యంగా నాలుగు అంశాలను ప్రతిపాదించారు:

కీలక పరిశ్రమలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉండాలి. ఎలక్ట్రిసిటీ, స్టీల్, కోల్, రైల్వే వంటి రంగాలు స్టేట్ ఆధీనంలో ఉండి ప్రజలకు సమానంగా సేవ చేయాలి.

ప్రతి పౌరుడికి ప్రభుత్వ ఆధ్వర్యంలో బీమా కలగాలి.- ఉద్యోగం, వృద్ధాప్యం, ప్రమాదం, నిరుద్యోగం వంటి సందర్భాల్లో భద్రత కల్పించాలి.

వ్యవసాయ భూమి జాతీయకరణ చేసి సమానంగా పంచాలి.- పెద్ద పెద్ద భూస్వాములు సమాజాన్ని దోచుకోవడాన్ని నిలిపివేయాలి.

వ్యక్తిగత భూస్వామ్యం రద్దు చేసి, సమిష్టి సాగు ప్రవేశ పెట్టాలి.-ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలిగేలా వ్యవసాయం సామూహికంగా సాగించాలి.



అంబేద్కర్ దృష్టిలో ఇది కేవలం ఆర్థిక విధానం కాదు, సాంఘిక విప్లవానికి పునాది. ఎందుకంటే కుల ఆధారిత భూస్వామ్యం, దళితుల అణచివేతకు ప్రధాన కారణం.అయితే రాజ్యాంగ సభలో ఉన్న ఇతర నాయకులు ఆయన ప్రతిపాదనలను అంగీకరించలేదు. ఫలితంగా వాటిని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్గా రాజ్యాంగంలోని నాలుగవ భాగంలో చేర్చారు.ఇవి మార్గదర్శకాలు మాత్రమే కానీ చట్టబద్ధ హక్కులు కావు.అంటే ప్రభుత్వం అమలు చేస్తే బాగుంటుంది, కానీ అమలు చేయకపోతే పౌరుడు కోర్టులో హక్కుగా అడగలేడు.

అంబేద్కర్ దీనిని నిరాశగా చూశాడు. ఆయన చివరి ప్రసంగంలో “రాజకీయంగా సమానత్వం వచ్చినా, ఆర్థికంగా, సాంఘికంగా అసమానతలు కొనసాగితే విప్లవం తప్పదు” అని హెచ్చరించాడు.

1980 తర్వాత ప్రపంచంలో కొత్త ఆర్థిక విధానం గ్లోబలైజేషన్ ప్రారంభమైంది. అభివృద్ధి చెందిన దేశాలు, IMF, ప్రపంచ బ్యాంక్, WTO లు కలసి “వాషింగ్టన్ కాన్సెన్సస్” అనే విధానాన్ని రుద్దాయి.

### దీనిలో ప్రధాన అంశాలు:

లిబరలైజేషన్ - ప్రభుత్వ ఆంక్షల సడలింపు

ప్రైవేటైజేషన్ - ప్రభుత్వ రంగం తగ్గించి ప్రైవేటు రంగం పెంచడం

గ్లోబలైజేషన్ - అంతర్జాతీయ మార్కెట్ ఆధిపత్యం

భారతదేశం 1991 తర్వాత ఈ విధానాలను వేగంగా అమలు చేసింది.విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు - అన్నింటినీ ప్రైవేటు రంగానికి వదిలేశారు.

ఫలితంగా డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో ఉన్న సామాజిక న్యాయం లక్ష్యాలు నిర్వీర్యమయ్యాయి.అంబేద్కర్ కోరుకున్న స్టేట్ కాపిటలిజం స్థానం మార్కెట్ కాపిటలిజం దక్కించుకుంది.2004-05లో 60% ఎస్.టి., 43% ఎస్.సి. పేదరిక రేఖ కిందే ఉన్నారు.మొత్తం పేదవారిలో అధిక శాతం దళితులే.GDP పెరుగుదల ఉన్నా, అది దళితుల జీవితాల్లో మార్పు తేవలేదు.1980లో పబ్లిక్ సెక్టార్ ఉద్యోగాలు 19.6 మిలియన్లు, 1997 నాటికి 18.2 మిలియన్లు.రిజర్వేషన్ వల్ల వచ్చిన లాభం పరిమితంగానే ఉంది.ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ లేకపోవడంతో దళితులు క్రమబద్ధమైన ఉద్యోగాలకు దూరమయ్యారు.1990 నాటికే నగరాల్లో 60% పాఠశాలలు ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలు.

నాణ్యమైన విద్య ధనికులకు మాత్రమేబీ పేదలకు ప్రభుత్వ పాఠశాలలే.దళితులు మేలైన విద్యకు దూరమై, కుల ఆధారిత అసమానతలు మరింత బలపడ్డాయి.ప్రభుత్వ ఆరోగ్య ఖర్చు 1980లో 0.81%, 1990లో 0.74%.ప్రైవేటు వైద్య ఖర్చు మూడింతలు పెరిగింది.పేదలు కనీస ఆరోగ్య సేవలకే దూరమయ్యారు.

### అంబేద్కర్ లక్ష్యం

కులతత్వ నిర్మూలన,ఆర్థిక సమానత్వం,స్టేట్ సోషలిజం ద్వారా బలహీన వర్గాల రక్షణ, మార్కెట్ ఆధిపత్యం,ప్రైవేటు రంగానికి ప్రాధాన్యం, అసమానతల పెరుగుదల,రిజర్వేషన్ నిర్వీర్యం, విద్య, ఆరోగ్య హక్కుల వాణిజ్యీకరణ,డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కేవలం పాలనా పుస్తకం కాదు, సమాజ రూపాంతర ఆయుధంగా భావించాడు. కానీ - మొదట రాజ్యాంగ సభ ఆయన ఆర్థిక సూత్రాలను తిరస్కరించింది.తరువాత ప్రపంచీకరణ వల్ల స్టేట్ పాత్ర బలహీనమైంది. ఈ రెండు వంచనల వలన దళితులు, బలహీన వర్గాలు ఇంకా అణగారిన స్థితిలోనే ఉన్నారు. నాణ్యమైన విద్యకు దూరంప్రైవేటు ఆరోగ్య సేవల భారాన్ని భరించలేకపోవడం,భూమి లేనిస్థితి,ఉద్యోగ అవకాశాల లోపం,అందువల్ల సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించాలంటే -డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ని చట్టబద్ధంగా అమలు చేయాలి.విద్య, ఆరోగ్యం, ఉద్యోగం, భూమి - ఇవి పౌరుల ప్రాథమిక హక్కులుగా చేయాలి.

అప్పుడే అంబేద్కర్ కలగన్న సమాజం - సర్వమానవ సమానత్వం, సాంఘిక న్యాయం కలిగిన భారతదేశం - సాధ్యం అవుతుంది.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, దేశానికి మార్గదర్శి. ఆయన కలలు నేటి పరిస్థితుల్లో ఇంకా అసంపూర్ణంగానే ఉన్నాయి. మొదట ఆయన ప్రతిపాదనలను తిరస్కరించడం, తరువాత గ్లోబలైజేషన్ కారణంగా స్టేట్ బలహీనపడటం - ఈ రెండు ద్రోహాలు సమానత్వ సమాజ నిర్మాణానికి అడ్డంకులు అయ్యాయి.

అందువల్ల నేటి తరానికి ఉన్న కర్తవ్యమేమిటంటే అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం, రాజ్యాంగంలోని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ను నిజంగా అమలు చేయడం. అప్పుడే ఆయన కలగన్న సమానత్వ సమాజం సాకారం అవుతుంది.

మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకుడు



**మన్నారం నాగరాజు**

# మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం





**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
హృదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని KBR పార్క్ ఆవరణలో విత్తన మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హృదయం ఫౌండేషన్ ప్రెసిడెంట్ అమ్ముల మధుకర్ యాదవ్, సభ్యులు వినయ్, దేవా, నాగరాజు మరియు GHMC సిబ్బంది పాల్గొన్నారు. మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా, మనం పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, దైవారాధన చేసిన పుణ్యాన్ని కూడా పొందుతాము.

# ఘనంగా గణేష్ ఉత్సవం



**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు 28 :**
శ్రీబాల గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వ ర్యంలో గురువారం నెల్లూరు సత్య నారాయణపురంలోని కిన్నెర ప్రసా ద్ లే అవుట్ లో శ్రీ బాల గణేష్ మ హెూత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆట, పాటలతో చిన్నా రులు అలరించారు. అనంతరం కోలాటం, మ్యాజిక్ షో, నృత్య ప్రదర్శనలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం అచ్చు చౌదరి సౌజన్యంతో అన్నదాన కా ర్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో మిజీషియన్ డాక్టర్ రాచ పాలెం రఘు, ఉపాధ్యాయులు డాక్ట ర్ చీదరాల చెన్నయ్య, శ్రీబాల గణే ష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీహరి, అ శోక్, నారాయణరెడ్డి, కల్లగుంట శ్రీ కాంత్, అచ్చు చౌదరి, వంశీకృష్ణ, భాను కుమార్, ఎన్.శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రా రెడ్డి కి నివాళులర్పించిన సత్యం శ్రీరంగం....



**కూకట్ పల్లి ఆగస్ట్ 28 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమదించిన నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో వారి స్వగృహంలో జైపాల్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ సెక్రటరీ గజ్జి భాస్కర్ లు కలసి పరామర్శించి అనంతరం రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాని అన్నారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..**



**కూకట్ పల్లి ఆగస్టు 28 వెలుతురు:**
వినాయక చవితి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని సుమిత్ర నగర్ కనకదుర్గమ్మ గుడి, గాంధీ హైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వడ్డేపల్లి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీరామ యూత్ అసోసియేషన్ సుమిత్ర నగర్, కూకట్ పల్లి రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారాన్ని బాధ్యతగా బాధ్యతగా భావిస్తా

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దళిత విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు గతంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని కలసి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ( %న్యూ%) లో 2025-26 విద్యాసంవత్సరంలో దళిత విద్యార్థినీ, విద్యార్థులు 64 మందికి అడ్మిషన్లు,ఫీజు బకాయిలు 18 కోట్ల రూపాయలు, స్టేషనరీ బకాయిలు 21 లక్షలు, స్కాలర్ షిప్ బకాయిలు 10 లక్షల రూపాయల నిధుల విడుదలకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే వారిని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అధికారుల వద్దకు తీసుకువెళ్లి వారు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని



కోరారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తక్షణమే అధికారులను పిలిపించుకుని పిల్లలకు వెంటనే అడ్మిషన్లు ఇప్పించి,వారి బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు వారి సమస్యలను పరిష్కరించడం తో గురువారం రోజున కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని వారి నివాసంలో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున వారి ప్రతినిధులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజాసమస్యల పరిష్కారమే తన ధ్యేయమని,ఇది నా బాధ్యత అని వారికి చెప్పి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కూడా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల తో కలిసి త్వరలోనే కలిసి కృతజ్ఞతలు తెలియజేద్దామని వారితో చెప్పారు.

# గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి...

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..**

**కూకట్ పల్లి ఆగస్ట్ 28 వెలుతురు:**
వినాయక చవితి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్, ఎన్టీఆర్ శివాలయం, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం సందర్శించి గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే సామాజిక వర్గానికి అన్నీ పదవులు ఇచ్చుకుంటు బీసీలకు న్యాయం చేస్తానంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నమ్మేదేలా

**- లా సెక్రెటరీగా బీసీలు పనికిరారా ??......**

**- లా సెక్రెటరీగా బీసీలను నియమించకపోవడంపై బీసీ నేత జాజుల లింగంగౌడ్ ఆగ్రహం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
నేను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు బిల్లు మరియు ఆర్డినెన్స్ తెస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాన్ని అడ్డుకుంటుందని చెప్తూ బీసీలను నయవంచనకు గురి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లా సెక్రటరీ పదవికి బీసీలు అర్హులు కారా ?? అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఇచ్చే అవకాశం ఉన్న లా సెక్రెటరీ పదవి బీసీలకు ఇవ్వకుండా ఇవ్వని పదవుల కోసం మీరు ఆరాటపడడం చూస్తుంటే చాలా సిగ్గనిపిస్తుంది.నీ చేతిలో ఉన్న లా సెక్రెటరీ పదవి బీసీలకు ఇచ్చే అవకాశం ఉన్న ఇవ్వకుండా అగ్రకులానికి చెందిన పాపిరెడ్డికి ఇవ్వడం లోనే మీ యొక్క అగ్రకులతత్వం బయటపడ్డదన్నారు. ఇదివరకే కార్పొరేషన్ చైర్మన్ పదవులన్నీ మెజార్టీగా అగ్రకులాలకు ఇచ్చి లా సెక్రటరీ పదవి కూడా అదే సామాజిక వర్గానికి ఇచ్చారని అన్నారు.అన్ని పదవులు అగ్రకులాలకే ఇచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం చేస్తానంటే నమ్మేదెలా అని జాజుల అన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

**- ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి**

**- టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 28:**
విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని టీ పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపికి దమ్ముంటే వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి బీసీ బిల్లును ఆమోదించాలని, ఇండియా కూటమి పూర్తి మద్దతిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా గాంధీభవన్ లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శులు నాగభూషణం. కొమరయ్య, ఉపాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ , శ్రీనివాస్ గౌడులు గురువారం మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నెల రోజులపాటు పార్లమెంటు సమావేశాలు జరిగితే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా బీజేపీ ఎంపీలు ప్రధానిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాల్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. బిజెపి నేతలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి బిజెపి రకరకాల కుట్రలు చేస్తుందని



ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద ఉందని వెంటనే ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపికి బీసీలు సరైన రీతిలో గుణపాఠం చెబుతారని, బిజెపి బీఆర్ఎస్ పార్టీలను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బొంద పెడతారని ఆయన హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని, విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా ముగియడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

# గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న పురేందర్ రెడ్డి...



**కూకట్ పల్లి ఆగస్టు 28 వెలుతురు:**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడి వద్ద మొదటి రోజు వెల్ఫేర్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి, కమిటి సభ్యులు పూజారి కిరణ్ పంతులు చేతుల మీదుగా ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెంగల్ రెడ్డి, జి ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు సాయి భార్గవ్, అశ్విత్, రిత్విక్, కిషోర్, రోహిత్, నందు, కళ్యాణ్, క్రాంతి, అనిల్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

**- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



**కాచిగూడ, వెలుతురు ఆగస్ట్ 28:**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ నెల 31వ తేదీన రవీంద్రభారతిలో నిర్వహించనున్న బీసీ యుద్ధభేరి పోస్టర్ను గురువారం బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్, జోషి రాఘవ, మాణిక్ ప్రభు యాదవ్, భరత్ గౌడ్, ఓబీసీ సీనియర్ నేత గోపిశెట్టి ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## సత్వరంగా విద్యుత్ పునరుద్దరణ చర్యలు: సిఎండి

**హైదరాబాద్,ఆగస్ట్28( వెలుతురు):**
వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగంగా చేస్తున్నామని టీజీఎన్పీడీసీఎల్ సంస్థ సీఎండీ వరుణ్రెడ్డి తెలిపారు. కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలాయ న్నారు. 21 ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినగా.. 17 పునరుద్ధించినట్లు- చెప్పారు. వరద నీటిలో 86 ట్రాన్స్ఫార్మర్లు మునిగాయని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచిన గ్రామాలకు సిబ్బంది వెంటనే వెళున్నారు. విద్యుత్ పునరుద్ధరణకు బ్రేక్డౌన్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. విద్యుత్ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేస్తు న్నారు. ఒక్క ఉద్యోగి కూడా సెలవుపై వెళ్లొద్దని ఆదేశించామని తెలిపారు.

# సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము 8వ ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయండి

**- జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
గీతా వృత్తిదారుల సమస్యలే ప్రధాన ఎజెండాగా బహుజన ఉద్యమకారుడు సర్వాయిపాపన్న ఆశయ దిశగా రాజ్యాధికారమే లక్ష్యంగా పాపన్నగౌడ్ 375 వ జయంతి వారోత్సవాలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్టంలో రాజకీయాలకు అతీతంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తు ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎనిమిదో సంవత్సరం ఆవిర్భావ వేడుకలు 29.08.2025 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము వేడుకలు విజయవంతం చేయాలని అలాగే ఆరోజున గౌడ గీతా వృత్తిదారులకు సేవలు అందిస్తున్న జాతి బిడ్డలను గుర్తించి సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించనున్నట్టు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ తెలిపారు.అదే విదంగా ఈ



కార్యక్రమానికి రాష్ట మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ టి పీసీసీ అద్యక్షులు బొమ్మగాని మహేష్ గౌడ్ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ రాష్టంలోని వివిధ గౌడ సంఘాల అధ్యక్షులు కూడా హాజరు అవుతున్నారని రాష్టంలో ని గౌడ గీతా వృత్తిదారులు హాజరై 8వ ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలని వీరస్వామిగౌడ్ కోరారు అదే విదంగా గౌడ జాతిలో పాపన్న ఆశయం కొరకు సేవలు అందిస్తున్న వివిధ గౌడసంఘాల నాయకులకు ప్రజా ప్రతినిధులకు బీసీ నాయకులకు బహుజన బిడ్డలకు వివిధ రంగాల్లో సేవలు అందించి పాపన్న ఆశయం కొరకు పోరాడుతున్న జాతి బిడ్డలకు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ సేవ పురస్కారాలు అందించటానికి రాష్ట కమిటీ నిర్ణయించిందని ప్రతి సంవత్సరం కూడా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేసి ప్రతి సంవత్సరం కూడా సంఘము అందించనున్నట్టుప్రతి సంవత్సరం కూడా ఆవిర్భావ వేడుకల సందర్భముగా అందించాలని సంఘము రాష్ట నాయకులు తెలిపారు.కావున ప్రతి ఒక్కరు సంఘము నాయకులు వివిధ గౌడ సంఘాల నాయకులు బీసీ బహుజన సోదరులు గౌడ గీతా వృత్తి దారులు హాజరై సంఘము పటిష్టత కొరకు జాతి అభివృద్ధి కొరకు మీ సహాయ సహకారాలు అందించి జాతి హక్కుల కొరకు పాపన్న ఆశయం కోరకు పార్టీలకు అతీతంగా కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట ప్రదాన కార్యదర్శి పల్స%శీ% సోమన్న గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ రాష్ట కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో వరద స్థితిగతులపై కలెక్టర్ తో ఎంపీ రవిచంద్ర సమీక్ష



**ఖమ్మం, వెలుతురు ఆగస్ట్, 28:**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం జిల్లాలో సంభవించే వరద స్థితిగతుల పై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమీక్షించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. ఈ మేరకు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ తో ఫోన్లో మాట్లాడి భారీ వర్షాలు, వరదల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి జిల్లాలో ఇబ్బంది లేదని, గురువారం కూడా భారీ వర్షం కురిస్తే వరదపోటు ఉండే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు. ఒక వేళ అలాంటి పరిస్థితే వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు కు కలెక్టర్ అనుదీప్ నివేదించారు. ఒకవేళ వరద తలెత్తె పరిస్థితి వస్తే ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ నుంచి కూడా అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు.

# జేపల్లిలో గణపతికి ఘనంగా పూజలు



**వెలుతురు, చారకొండ ఆగస్టు 28 :**
వినాయక చవితి పండుగ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలంలోని పలు గ్రామాలలో గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించారు. జేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పా టు చేసిన గణేష్ మండపంలో గ్రామస్థులు, యువత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మల్లెపాకుల అరవింద, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# జేపల్లి గ్రామపంచాయితీ ఓటర్ల జాబితా విడుదల



**వెలుతురు, చారకొండ ఆగస్టు 28 :**
చారకొండ మండలంలోని జేపల్లి గ్రామ పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం వార్డు వారీగా ఓటర్ల జాబితా విడు దలైంది. ఓటర్లు తమ పేర్లు సరిచూసుకుని తప్పులు ఉంటే గ్రామ పంచాయతీకి తెలియజే యాలని గ్రామ కార్యదర్శి జి. మల్లేష్ యాదవ్ సూచించారు. సవరణలకు ఈ నెల 30 వరకు మాత్రమే గడువు ఉందని, ఈ అవకాశాన్ని వినియో గించి యువతతో సహా అందరూ జాగ్రత్తగా జాబితాను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులు పంపిన తెలంగాణ ఉద్యమకారులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 28**
పట్టణ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్టు కార్డుల కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు పోస్టు కార్డుల కార్యక్రమం నిర్వహించారు అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ , ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మండల అధ్యక్షులు నోముల శంకర్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా జార?ండ్ ప్రభుత్వం తరహా ఉద్యమకారులకు25వేల పింఛన్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కొండే మల్లేశం, గుండ్లపల్లి బాలయ్య, ఆముద శ్రీనివాస్, మోటే అంజయ్య, పోత్నాని అశోక్, ఆళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 28**



నీర్నంల గ్రామంలో ఏటేల్లి నరసింహా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నోముల ప్రవీణ్, యువజన నాయకులు నోముల స్వామి, ముత్యాల శివ, చిప్పలపల్లి రామచంద్రం, చిప్పలపల్లి జితేందర్, చిప్పలపల్లి స్వామి, నోముల యాదగిరి, నోముల కృష్ణ, చిప్పలపల్లి నరసింహ, చిప్పలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాయిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించి కుక్కల బెడదని నివారించాలి.

**- సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యదర్శికి వినతి.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 28**
మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించి,కుక్కల బెడదను నివారించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బోర్ల నీరు అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచినీటి బోర్లు వేయాలని,కుక్కల బెడదతో అనేకమంది గాయాల పాలవుతున్నారని కుక్కల నివారణకు ప్రత్యామ్నాయం తీసుకోవాలని,గ్రామంలో డ్రైనేజీల దుర్గంధంతో వ్యాధులు ప్రబలుతున్నాయని వెంటనే పారిశుద్ధ్యం పై దృష్టి కేంద్రీకరించి,అన్ని వార్డుల్లో లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే 30న రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,నాయకులు ఎర్ర రవీందర్,ఎర్ర కాటమయ్య,అంతటి నర్సింహా,పొట్లచెర్వు నాగయ్య,సాగర్ల శేఖర్, బాణాల నవీన్ రెడ్డీ, ఎర్ర రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట డిగ్రీ కాలేజీలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 28**
స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాలిబాల్ లో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో గవర్నమెంట్ జూనియర్ కళాశాల రామన్నపేట, వలిగొండ విద్యార్థులు మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రామన్నపేట విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంటును కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవీందర్ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ప్రారంభిస్తూ క్రీడలు విద్యార్థుల శారీరక దారుణ్యానికే కాకుండా మానసికల్లాసానికి ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడాంశాల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఈ పోటీల్లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రామన్నపేట ప్రథమ బహుమతి కైవసం చేసుకోగా గవర్నమెంట్ జూనియర్ కళాశాల రామన్నపేట ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ కు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, డాక్టర్ జె చిన్న బాబు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవీందర్ రావు నివాళులర్పించారు.

# కరంజ ప్రాజెక్ట్ ని తలపిస్తున్న నిమ్జ రహదారి పరిసర పంట పొలాలు

**- పంట పొలాల్లో వరద నీటితో లబోదిబోమంటున్న పరిసర రైతులు**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 28:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా





నిర్మించతలపెట్టిన నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానిఫెకచరింగ్ జోన్ నిర్మాణంలో భాగంగా జహీరాబాద్ మండల పరిధిలోని ఉగ్గేల్లి గ్రామ శివారు నుంచి బర్దిపూర్ గ్రామ శివారు వరకు 100 ఫీట్ల రోడ్డు నిర్మించిన విషయం తెలిసిందే. రోడ్డు నిర్మాణంలో సంబంధిత అధికారులు ప్రణాళిక రహితంగా నిర్మాణం చేపట్టడం, భారీ వర్షాలు కురిస్తే వరద నీరు పోవడానికి ఎలాంటి మార్గాలు చూపెట్టకపోవడంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రోడ్డుకి ఇరువైపుల వరదనీరు నిలిచిపోవడంతో పంటలు నీట మునిగి రైతులు పెద్దమొత్తంలో నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. నిమ్జ రోడ్డు నిర్మాణం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నట్టు రైతులు వాపోయారు. నిర్మాణ పనుల్లో ప్రణాళిక రహితంగా వ్యవహరించిన అధికారులు, గుత్తేదార్లపై చర్యలు తీసుకొని వర్షాలు కురిస్తే పొలాల్లో నీరు నిలిచిపోకుండా వరద నీటిని వాగులు, వంకలకు కనేక్టింగ్ ఇవ్వాలని కోరుతున్నారు. గత మూడు రోజులగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నిలిచిపోయిన వరద నీటి వల్ల పంట పొలాలు కర్ణాటక రాష్ట్రంలోని కరంజ ప్రాజెక్టును తలపిస్తుందని రైతులు, కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# ప్రాథమిక పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను వెంటనే నియమించాలి.

**- తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లం,లక్ష్మణ్**



**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు 28:-**
మెదక్ జిల్లా కేంద్రంలోని తపస్ కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎల్లం,చల్లా లక్ష్మణ్ లు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందుట వలన చాలాచోట్ల ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయులు ఒకటికన్నా ఎక్కువ ఖాళీలు ఏర్పడ్డాయన్నారు.తద్వారా ప్రాథమిక పాఠశాలలు నడవడం చాలా కష్టతరం అవుతోందనిఎస్జీటీ ఖాళీలు ఏర్పడినచోట వెంటనే విద్యా వాలంటీర్ల నియమాకం చేసి పాఠశాలలకు ముఖ్యంగా విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని,పూర్తిస్థాయిలో నియమాకం చేయుటకు ఆలస్యం అవుతుంది కాబట్టి వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,తిరుపతి,సిద్ధు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిన పెంకుటిండ్లు

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 28:**
మెదక్ జిల్లా కాళ్లకల్ లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రెండు పెంకుటిండ్లు కూలి నేలమట్టమయ్యాయి.ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్లకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేశ్ ముదిరాజ్ గ్రామ కార్యదర్శి ప్రియాంక కూలిన పెంకుటిండ్లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరో రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న పెంకుటిండ్లలో ఉండటం ప్రమాదకరమనీ వెంటనే సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఇండ్లు కూలిన వారికి



ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తొలగించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.కాగా వారి వెంట మైనారిటీ నాయకులు ఇర్ఫాన్, చుక్కా నర్సింహ మరియు బిల్ కలెక్టర్లు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# గణనాథుని పూజల్లో మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 28**
బోగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కొలువుతీరిన పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన విగ్నేశ్వరుని నవరాత్రి వేడుకల్లో రెండవ రోజు మాజీ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణనాథుని పూజలు చేయడం వల్ల గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, జీవిస్తారని,జీవితంలో వచ్చే అడ్డంకులు తొలగిపోతాయని, మనశ్శాంతి సానుకూల శక్తి పెరుగుతాయని, ప్రకృతికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో చిర్రగోని నవీన్, గోగు వెంకటరమణ,బద్దుల నరసింహ, గోగు యాదయ్య, తోల్సూరి వరుణ్,చిర్రగోని సాయి కుమార్, బద్దుల మహావీర్, బద్దుల సద్గురు, యాదవ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో పర్యటించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు -28:-**
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లాలో పర్యటించారు.రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను అలాగే లోతట్టు ప్రాంతాల్లోని వరద బాధితులను పరామర్శించారు.మనోహరాబాద్ తూప్రాన్ రామాయంపేట నార్సింగి మెదక్ మండలాల్లో పర్యటించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు జిల్లాలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఎంపీ వెంట భాజపా నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన కమీషనర్



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 28:**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాలు జలమయం కావడంతో కాలనీ వాసులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గణేష్ రెడ్డి తూప్రాన్ మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.గురువారం 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం జరిగింది.వర్షాకాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది.ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది.9వ వార్డులో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది.2వ వార్డులోని వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేయడం జరిగింది.పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం జరిగింది.మునిసిపల్ కమీషనర్ భారీ నుండి అతి భారీ వర్షాల కారణంగా పెద్ద చెరువును గాయత్రి నగర్ మరియు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.. ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలి..

**- ఖైరతాబాద్ గణేశుని వినతిపత్రం సమర్పించిన సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఖైరతాబాద్ మహా గణనాథుడికి సర్పంచుల జేఏసీ వినతి పత్రం అందించింది. సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ బడా గణేశుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మనసుమార్చి తాము అప్పు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన నిధులని విడుదల చేయాలని ఆ గణనాథుడిని కోరినట్లు వారు తెలిపారు. గత రెండేళ్లుగా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా తమ గోడు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఖైరతాబాద్ గణేశుని వద్దకు వచ్చినట్లు చెప్పారు. తెలంగాణ లోని మొత్తం 12769 గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత చర్యల వల్ల , సర్పంచులు డబ్బులు వడ్డీలకు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసి, ఇపుడు ప్రభుత్వం నుంచి నిధులు రాక వడ్డీ చెల్లించలేని స్థితిలో చివరికి వందలమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనెల 30వ తారీకు క్యాబినెట్ మీటింగ్ లో మంత్రివర్గం సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల చేసే విధంగా తీసుకోవాలని పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని...లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య మన్నె పద్మా రెడ్డి అంజయ్య గౌడ్ వెంకటాపురం రాజేందర్ వెంకట్ రామ్ రెడ్డి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో గణపతి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల వెలుతురు ఆగస్టు 28:**
మంచాల మండలం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలో భాగంగా ఆరుట్ల గ్రామంలో చండిశ్వర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషు ని మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆరుట్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణు వర్ధన్,రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆదేవుడిని వేడుకున్నారు ప్రతిఏడాది గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న చండీశ్వర సంఘం గణేశ్, ఉత్సవకమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా ఉత్సవకమిటీ సభ్యుడు మొగ్రి ఐలయ్య నాయకులు గుడ్డి మల్ల చంద్రయ్య అంతటి రాజుగౌడ్ మార సురేష్ కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు రావుల రాఘవ చండీశ్వర సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి బిజెపి కార్యాలయం వద్ద కొలువుదీరిన గణనాధుడికి ఘనంగా పూజలు..

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్...**



**కూకట్ పల్లి ఆగస్టు 28 వెలుతురు:**
కూకట్ పల్లి బిజెపి కార్యాలయం వద్ద వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో వినాయక చవితి వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, సి హెచ్. హనుమంతరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మొదటిరోజు గణపతి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని వినాయక భక్త బృందం కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాశ్ రావు ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం మొదటి రోజు పూజా వేడుకల్లో సూర్యప్రకాశ్ రావు, కమిటీ సభ్యులు విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక చవితి వజ్రోత్సవాలు ఆధ్యాత్మిక శక్తి, ఐక్యత, సద్భావనకు ప్రతీకలు అన్నారు. సమాజంలో మంచి విలువలను పెంపొందించడంలో ఇలాంటి ఉత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# "గణనాథుడి" కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**గాజుల రామారం వెలుతురు ఆగస్టు 28:**



గురువారం రోజున 125 – గాజుల రామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో "మిథిలా సేవా సంఘ్" గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ గారు ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు...విఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత సొసైటీలు, టి ఎఫ్ టి గ్రామాలకే మద్యం షాపులలో రిజర్వేషన్స్ కల్పించాలి

**- ఇచ్చిన మాట ప్రకారం 25% ఇవ్వాలి**
**- ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి**
**- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు. సొసైటీ, టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున రాంనగర్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ మద్యం షాపులలో రిజర్వేషన్స్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు. మద్యం షాపుల టెండర్లలో గౌడులకు 15% ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్స్ గత టీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గౌడులకు 25 శాతం పెంచుతామని చెప్పిందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. మద్యం వల్ల కల్లుగీత వృత్తి దెబ్బ తింటుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చొరవతో మద్యం వేలం పాటల్లో గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పించారు. ఫలితంగా 392 మంది ఉపయోగించుకున్నారు కానీ దీని వల్ల ఇచ్చిన ఉద్దేశం నెరవేర లేదన్నారు. కల్లుగీత సొసైటీలకు,TFT గ్రామాలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు. అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బేవరేజెస్, డిస్టలరీస్, బాటిలింగ్ తదితర మద్యం ఉత్పత్తి రంగంలో కూడా రిజర్వేషన్స్ కల్పిస్తే సొసైటీలు బలోపేతం అవుతాయని గీత కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కొత్త వారికి పెన్షన్ అమలు చేయాలని, నందనములోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని మరియు ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గీత కార్మికులు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యలపై సెప్టెంబర్ లో అన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ,గౌని వెంకన్న,వి వెంకట నర్సయ్య, బాల్నె వెంకట మల్లయ్య, పామనగుండ్ల అచ్చాలు, కార్యదర్శులు చౌగాని సీతారాములు, బూడిద గోపి,ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్, మడ్డి అంజిబాబు, పాల్గొన్నారు.

# అద్వితీయ రుచులకు కేరాఫ్ "బాబాయ్ హొటల్"

**- : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**గాజుల రామారం వెలుతురు ఆగస్టు 28:**
గురువారం రోజున 125 – గాజుల రామారం డివిజన్ పరిధి మిథిలా నగర్ (ప్రగతి నగర్) లో నూతనంగా ఏర్పాటుచేసిన "బాబాయ్ హొటల్" నూతన శాఖను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు అద్వితీయమైన రుచులను అందిస్తూ భోజన ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్న "బాబాయ్ హొటల్" నూతన శాఖను ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్, హొటల్ నిర్వాహకులు పవన్ కుమార్ – స్వప్న, నవీన్ కుమార్ – స్వాతి, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం...జలమయం అయిన నివాస ప్రాంతాలు, రోడ్లు

**- విచ్చల విడిగా వ్యర్థాలను వదులుతున్న అల్లనా...**
**- పట్టించుకొని సంబధిత అధికారులు...**
**- దుర్గంధం వాసన వదిలిన అల్లనా...**
**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవరగంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లు, వెంచర్ లు అన్ని జలమయం అయ్యాయని మాజీ ఎస్సి కార్పొరేషన్ చెర్మెన్ వై.నరోత్తం అన్నారు. ఈ మేరకు వారు పట్టణ శివారులోని అల్లనా కర్మాగారన్ని సందర్శించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఇదే అదనుగా భావించి అల్లనా పశువదశాల వ్యర్థాలను నాళాలో ప్రవహిస్తున్న నీటిలో వదులుతున్నారని ఆరోపించారు. దింతో చుట్టూ ప్రక్కల ప్రజలు దుర్గంధంతో అవస్థలు పడుతున్నారని, దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలున్నాయన్నారు. ఈ వ్యర్థాలు మొత్తం నారింజలో కలిసి నారింజ నీరు మొత్తం కలుషితమవుతున్నదని తెలిపారు. ఈ విషయమై గత జూన్ మాసంలో పొల్యూస్యన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన నాటి నుండి నేటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆరోపించారు. సంబధిత అధికారులు అల్లనా యాజమాన్యంతో కుమ్ముక్కై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇదేవిధంగా నాళాలు కాలువలు మళ్లించి, చిన్నవిగా చేసి అధికార పార్టీ నాయకులు వ్యాపారులు, అక్రమంగా వెంచర్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ అక్రమ వెంచర్ లలో మొత్తం నీరు నిలబడి చెరువులను తలపిస్తున్నాయని గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది కాని వారు స్పందిస్తే ఇలా జరిగేదికాదని స్పష్టం చేశారు. ప్లాట్లు కొనే వారు క్షుణ్ణంగా పరిశీలించి కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీనికి కారణం ఇరిగేషన్ అధికారుల అసమర్థతే అని అన్నారు. ఈ భారీ వర్షాలకు రోడ్లపై నీరు నిలబడి అల్గోల్, రాయిపల్లి డి గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. నారింజ ప్రాజెక్టు పూర్తిగా నిండుకొని గేట్లు చేడిపోయి సరిగ్గా తెరుచుకోనందున నీరు వెనక భాగాన నిలబడి పంటపొలాల్లో నీరు నిలబడి పంట నష్టం జరుగుతున్నదని తెలిపారు. గేట్లపై నుండి నిరంత నీరు వృధాగా కర్ణాటకకు తరలిపోతున్నదని, అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉంటే నీటిని కాపాడుకొనేవారమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, సి.యం. విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆరోగ్య మంత్రి రాజా నర్సింహా

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 28:–**
రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులతో మాట్లాడారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు.గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుంది.భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం రెవెన్యూ పోలీసులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారని ఇద్దరు వ్యక్తులు గల్లంతవగా వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారని ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు.జిల్లాకు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు.వరద ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు.గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు.మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరద ఉధృతిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు.రామాయంపేటలోని వరద ప్రభావిత



ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మంత్రి పరిశీలించారు.లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.నిజాం పేట మల్క చెరువు కోనాపూర్ నందిగామ రోడ్డులో దెబ్బ తిన్న బ్రిడ్జిని సాయి చెరువు అలుగులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు.భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు.దెబ్బతిన్న ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు.జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు.దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు.పంట నష్టం ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు.రామాయంపేట కామారెడ్డి,మెదక్ లలోని కొన్ని మండలాలలో,ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు.ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు.

# ఆకట్టుకున్న శ్రీకృతి, శ్రీత సాంస్కృతిక కార్యక్రమాలు





**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

శ్రీధర్ ప్లాజా నటరాజ్ రెసిడెన్సి అపార్ట్మెంట్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది భక్తులను ఆకట్టుకునే విధంగా సాంస్కృతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి శ్రీకృతి, శ్రీత చేసిన నృత్యాలకు ప్రేక్షకులను మంత్రముగ్ధున్ని చేసినారు ప్రేక్షకులను ఆకట్టుకున్నది శ్రీధర్ ప్లాజా నటరాజు అపార్ట్మెంట్ సెక్రెటరీ రామకృష్ణ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ కుమార్ టీఎస్ టీఎస్ హాస్పిటల్ న్యూరో సర్జన్ వచ్చి వారికి ఆశీర్వచనాలు పలికి నారు మనం ఎప్పుడు భగవంతుని తలుచుకోవాలి ముందుగా ఆ దేవదేవుడైన గణపతిని తలుచుకొని కార్య మొదలుపెట్టాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అపార్ట్మెంట్ సెక్రటరీ రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ బాల బాలికల ప్రతిభను వెలికి తీయాలి అది మనందరి బాధ్యత నేటి బాలలే రేపటి పౌరులని వారిని కచ్చితంగా మనం ప్రోత్సహించాలని వారు మాట్లాడారు వారికి ఘనంగా కమిటీ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ముందుగా లలిత విష్ణు సహస్రనామ పారాయణం చేసినారు తరువాత గణపతి పాటలు పాడినవారు అరుణ, లౌక్య, అనురాధ, చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీఎం రావు,రాధ, శ్రీనివాస్,శ్రీలత మురళి, వినేష్ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు


# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులుగా కరుణాకర్ ఏకగ్రీవం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో నీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అడక్ కమిటీ సమావేశంలో ఎన్నికల నిర్వహణ కు కమిటీ ఏర్పాట్లు చేసింది.ఎన్నికల్లో కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైపూర్ మండలంలోని సాగర్ రావు బిల్డింగ్ లో గురువారం పాత్రికేయుల సమావేశమై మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గోదరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కుర్రె శ్రీకర్, ఉపాధ్యక్షులుగా కాట్కూరి తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా కోశాధికారి సోదరి దుర్గ ప్రసాద్, సలహాదారుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ రామగిరి రాము, మోతె సాయి బాబా, పులి మధునేష్, మంతెన సతీష్ లను సభ్యులుగా ఎన్నుకున్నారు, ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారిని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ తనమీద ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు, ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుదామని పేర్కొన్నారు. పాత్రికేయుల ఆధ్వర్యంలో మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.

# వృద్ధురాలిపై అఘాయిత్యం చెట్టు కట్టేసి కొట్టిన స్థానికులు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో వృద్ధురాలిపై అఘాయిత్యం జరిగినట్లు సమాచారం. చెట్టుకు కట్టేసి కొట్టిన స్థానికులు ఈ వీడియో స్థానిక మద్యమాలలో చెక్కలు కొడుతుంది అనంతరం స్థానికులు నిందితుడిని పట్టుకొని పోలీసులకి అప్పగించినట్టు తెలుస్తుంది.

# ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

మంచిర్యాల సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. గత రెండు రోజులుగా కడెం, నిర్మల్, తదితర ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా, ఎల్లంపల్లి ప్రాజెక్టు కు వరద ఉధృతి అనుకున్న దానికంటే రెట్టింపుగా పెరిగింది, ఫలితంగా అధికారులు 48 గేట్లను తెరిచి నీటిని దిగువ ప్రాంతానికి వదిలి పెడుతున్నారు, ఈ సందర్భంగా హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రేవంత్ రెడ్డి, ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి అధికారులతో వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏరియల్ సర్వే ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను సందర్శించారు.



# వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్.ఐ. శిరీషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08736-250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రికి ప్రజలకు మెరుగైన





వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డి.ఈ.ఎ.ఈ. లను అడిగి తెలుసుకున్నారు. వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర చర్యల కొరకు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. ముల్కల్ల లోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఘనంగా అన్న దాన కార్యక్రమం

**- అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

మంచిర్యాల పట్టణంలో నీ అంజనీ పుత్ర రియలెస్ట్ వారి ఆధ్వర్యంలో వినాయక నవ రాత్రోత్సవాల్లో మొదటి రోజు న అన్న దానం 2000 వేల మందికి పైగా ఘనంగా నిర్వహించారు. ప్రజలు అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని. సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది.



దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయింది. జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లుసూరినేనీ కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. విందు భోజనాలు నోరూరించే హల్వా, జిలేబీ, ఒకవైపు.. చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు. ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో స్పెషల్. ఇక వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు, మిక్సడ్ వెజిటేబుల్ క్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు.. ఇదీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో కనిపిస్తున్న మెనూ. వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ ఎక్కడా తగ్గడంలేదు. అందుకు తగ్గట్టు భారీగా ఏర్పాట్లు చేసారు. చిన్న చిన్న గల్లీల్లో 1500 నుంచి 2000 మందికి భోజనాలు వడ్డించేందుకు ఏర్పాట్లు చేసారు... భక్తులకు కడుపునిండా వడ్డించేందుకు ఘనంగా ఏర్పాటు చేసి వడ్డించారు.. జిల్లా వ్యాప్తంగా అంజనీ పుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా వసతులు కల్పిస్తున్నాయి.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజల రక్షణ దిశగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో వరద ఉధృతిని ఎం పి డి సి ఎల్ ఎస్.ఈ. తో కలిసి పరిశీలించి, మాత శిశు ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి లతో కలిసి గర్భిణులు, పిల్లల సంరక్షణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. పైన కురిసిన వర్షాల కారణంగా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు నుండి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఇన్ ఫ్లో పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నదీ తీరం సమీపంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి నుండి గర్భిణులు, పిల్లలను ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రికవర్ అయిన వారిని వారి అభిప్రాయం మేరకు డిశ్చార్జ్ చేయడం, వేరే ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 3, 4 రోజులలో వర్షం లేకపోతే నీరు తగ్గిపోతుందని, ప్రతి సంవత్సరం ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో 139 మంది గర్భిణీలు, పసిపిల్లలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని జన్నారం, దండేపల్లి, భీమిని, తాండూర్, కోటపల్లి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయిందని, ఆయా మండలాలలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగింది తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# రియల్ హీరో బండి సంజయ్









**గంభీరావుపేట వెలుతురు ఆగస్టు 28:** సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వరదల్లో చిక్కుకుపోయిన 5 గురు వ్యక్తులను కాపాడేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్నటి నుండి చేసిన క్రుషి ఫలించింది. ఆర్మీ హెలికాప్టర్లను ప్రత్యేకంగా రప్పించి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేసి కాపాడారు. దీంతో ప్రాణభయంతో వరదల్లో చిక్కుకుని బిక్కుబిక్కుమంటున్న బాధితులు క్షేమంగా బయటకు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఆర్మీ హెలికాప్టర్లు వస్తున్నాయనే సమాచారం అందుకున్న బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం నర్మాలకు చేరుకోవడం, అప్పటికే ఆర్మీ హెలికాప్టర్లు బాధితులను బయటకు తీసుకురావడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో నర్మాలకు కేంద్ర మంత్రి చేరుకోగానే క్షేమంగా బయటపడ్డ బాధితులు బండి సంజయ్ వద్దకు వచ్చి తమ ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు నర్మాల గ్రామస్థులతోపాటు అక్కడికి వచ్చిన జనమంతా బండి సంజయ్ ను "రియల్ హీరో" అంటూ అభివర్ణించారు. వారందరికీ అభివాదం చేస్తూ నర్మాల శివారులో పొంగుతున్న పొర్లుతున్న వరద ప్రవాహాన్ని వీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు.

మరోవైపు వరదల్లో గల్లంతైన నర్మాలకు చెందిన పంపుకాడి నాగయ్య నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని వారిని ఓదార్చారు. నాగం కుమారుడు సాయికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలంటూ భరోసా ఇస్తూ ముందుకు కదిలారు. నిన్నటి నుండి రెస్క్యూ ఆపరేషన్లలో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేసిన క్రుషి మరువలేనిదన్నారు. నర్మాలలో రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర సింగ్ ను అభినందిస్తూ కేంద్ర మంత్రి శాలువాతో సన్మానించారు.

అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "భారీ వర్షాలు, వరదలతో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. నర్మాల వరదల్లో బాదితులు చిక్కుకుపోయారని తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కోరిన వెంటనే ఆర్మీ హెలికాప్టర్లను పంపారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో నిన్న రాలేకపోయాయి. ఈరోజు వర్షం కొద్దిసేపు తెరిపి ఇచ్చిన వెంటనే హెలికాప్టర్లు వచ్చి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేశారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా లకు ధన్యవాదాలు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకించి ఆర్మీ చాపర్లను తెచ్చి బాధితుల ప్రాణాలు కాపాడిన రక్షణ శాఖ అధికారులకు అభినందనలు. ముఖ్యంగా ఎయిర్ కమాండర్ వీఎస్.శైని చేసిన క్రుషి అంతా ఇంతా కాదు. ఆయనకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. ప్రస్తుతమున్న రెండు హెలికాప్టర్లతోపాటు అదనంగా మరో రెండు హెలికాప్టర్లు సిరిసిల్లకు వచ్చాయి. వరద బాధిత ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ టైంలో దయచేసి రాజకీయాలు వద్దు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సరికాదు. బాధితులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పూర్తిగా సమన్వయంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి, మంత్రులతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని అంచనా వేస్తున్నాం." అని తెలిపారు.

### జిల్లా కలెక్టర్, ఎస్పీలకు హ్యాట్సాఫ్ చెప్పిన కేంద్ర మంత్రి

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రత్యేకంగా అభినందించారు. నర్మాలకు వచ్చిన కేంద్ర మంత్రిని జిల్లా కలెక్టర్, ఎస్పీ కలిసి పరిస్థితిని వివరిస్తూ తీసుకుంటున్న సహాయ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "జిల్లా కలెక్టర్, ఎస్పీ నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తూనే ఉన్నారు. వీళ్లు లేకుంటే భయంతో బాధితులు ఏమైపోయేవారో. వాళ్లకు ఎప్పటికప్పుడు భరోసా ఇస్తూ వారికి అవసరమైన సాయం చేస్తూ ప్రాణాలు కాపాడిన వీరిద్దరికీ హ్యాట్సాఫ్"అని అభినందించారు.

### నర్మాలలో ఎదురపడ్డ కేటీఆర్

మరోవైపు నర్మాల బాధితులను పరామర్శించి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళుతుండగా మాజీ మంత్రి కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్ ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా? అంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. కష్టపడుతున్నావంటూ కేటీఆర్ ఈ సందర్భంగా బండి సంజయ్ ను ఉద్దేశించి చెబుతూ నర్మాల బాధితులను పరామర్శించేదుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

### నిన్నటి నుండి నిరంతరం నర్మాల బాధితులను కాపాడేందుకు సంజయ్ యత్నం

గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఎగువనుండి ఊహించని విధంగా వరద నీరు రావడంతో నర్మాల వరదల్లో పిట్ల నర్సింహులు, ధ్యానబోయిన స్వామి, పిట్ల మహేశ్, పిట్ల స్వామి, జంగం స్వామి చిక్కుకుపోయారని సమాచారం వచ్చిన వెంటనే సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు ఫోన్ చేసి పరిస్థితిని వాకబు చేశారు. వరదల్లో చిక్కుకున్నందున వారిని కాపాడే పరిస్థితి లేదని, ఆర్మీ హెలికాప్టర్ సాయం కావాలని, అట్లాగే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ వెంటనే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఫోన్ చేసి ఆర్మీ హెలికాప్టర్లను పంపించాలని కోరారు. బండి విజప్తికి అంగీకరించిన రాజ్ నాథ్ సింగ్ తక్షణమే ఆర్మీ హెలికా ప్టర్లను పంపించాలని రక్షణ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన ఎయిర్ కమాండర్ వీఎస్.శైనీ, గ్రూప్ కెప్టెన్ హెచ్ సీ ఛటోపాధ్యాయ హకీంపేట నుండి నిన్న సాయంత్రమే హెలికాప్టర్లను పంపారు. అయితే కొద్దిదూరం వెళ్లిన 2 హెలికాప్టర్లు వాతావరణం అనుకూలించకపోవడంతో వెనుదిరిగాయి. అయితే బాధితులు అధైర్యపడొద్దని, వాతావరణం అనుకూలించిన వెంటనే హెలికాప్టర్లు నర్మాలకు వస్తాయని, ఎయిర్ లిఫ్ట్ చేస్తాయని భరోసా ఇచ్చారు.

# మహిళలు ఎందులో తక్కువ?

- మహిళ చేతికి తాళం చెవి ఇస్తే ఆ ఇల్లు బాగుపడుతుంది
- మోదీ ఈ దేశ బడ్జెట్ ను నిర్మల సీతారామన్ చేతిలో పెట్టారు
- ఆర్థిక ప్రగతిలో ప్రపంచంలోనే 4వ స్థానానికి చేర్చారు
- జిల్లా కలెక్టర్ గా పమేలా సత్పతి వినూత్న కార్యక్రమాలతో పాలన చేస్తున్నారు
- అందుకే మహిళలకు ఉచితంగా ఎలక్ట్రిక్ ఆటోలిస్తున్నాం
- పీజీ, బీటెక్ చేసిన మహిళలు స్వయం ఉపాధి కోసం ఆటోలు నడిపేందుకు సిద్ధపడటం సంతోషం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ లో 15 మంది నిరుపేద మహిళలకు ఉచితంగా ఎలక్ట్రిక్ ఆటోలను అందజేసిన కేంద్ర మంత్రి
- 2 నెలలు ప్రత్యేక శిక్షణనిచ్చి డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చిన జిల్లా కలెక్టర్
- ఒక్కో ఆటో ఖరీదు రూ.3.5 లక్షలపైనే
- ఆటోలు అందుకున్న మహిళలు ఆనందం వర్ణణాతీతం
- బండి సంజయ్, కలెక్టర్ అందించిన సాయాన్ని జన్మలో మర్చిపోలేమని వెల్లడి









**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 28:** మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని, అవకాశమిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "ఏ ఇంట్లోనైతే మహిళలకు ఇంటి తాళం చెవి అప్పగిస్తారో ఆ ఇల్లు బాగుపడుతుంది. మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల దేశ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారి చేతిలో పెట్టడంవల్లే ఆర్థిక ప్రగతిలో మన దేశం పరుగులు పెడుతోంది. 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరుకుంది."అని తెలిపారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకునే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళల అభివ్రుద్ధికి ప్రత్యేక ద్రుష్టి సారించారని తెలిపారు.

బుధవారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా వద్ద 15 మంది నిరుపేద మహిళలకు కాలుష్యరహితమైన ఎలక్ట్రిక్ ఆటోలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కో ఆటో విలువ రూ.3.5 లక్షలు. ఈ ఆటో అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీతో తయారు చేశారు. స్టీల్ రూఫ్ తో తయారు చేసిన ఆటో డబుల్ స్పీకర్ ఎఫ్ఎం వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. పెట్రోల్/డీజిల్ ఆటోల ఖర్చుతో పోలిస్తే 70 నుండి 80 శాతం తక్కువ ఖర్చు ఆదా అవుతుంది. మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువ. కార్పొరేట్ రెస్పాన్స్ బిలిటీ ఫండ్ (సీఆర్ఎఫ్) నిధులతో ఈ ఆటోలను కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని నిరుపేద మహిళలకు అందజేయడం గమనార్హం. 15 మంది మహిళల్లో 10 మందికిపైగా పీజీ, బీటెక్ విద్యను పూర్తి చేసిన వారే కావడం విశేషం. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో 15 మంది మహిళలకు 2 నెలలపాటు ఉచితంగా శిక్షణనివ్వడంతోపాటు డ్రైవింగ్ లైసెన్సులు అందించిన అనంతరం నేడు ఆ మహిళలకు కలెక్టర్ పమేలా సత్పతి, మాజీ మేయర్ సునీల్ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బండి సంజయ్ ఆటోలను పంపిణీ చేశారు. కొద్దిసేపు బండి సంజయ్, సునీల్ రావు ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే...

ఏ ఇంట్లోనైతే మహిళలకు ఇంటి తాళం చెవి అప్పగిస్తారో ఆ ఇల్లు బాగుపడుతుంది. ఏ కుటుంబంలో మహిళ చేతికి డబ్బు ఇస్తారో ఆ కుటుంబం బాగుపడుతుంది. ఆ విషయం తెలుసు కాబట్టే మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ గారు 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల దేశ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారి చేతిలో పెట్టారు. తొలి ఆర్థిక మంత్రి కూడా నిర్మలా సీతారామనే. అందుకే ఆర్థిక ప్రగతిలో మన దేశం పరుగులు పెడుతోంది. 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరుకుంది విదేశాంగ మంత్రిగా తొలిసారి తెలంగాణ చిన్నమ్మ సుష్మస్వరాజ్ కు అవకాశం కల్పిస్తే అద్భుతంగా పనిచేశారు. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మగారికి రాష్ట్రపతిగా అవకాశమిచ్చారు. ఆర్మీసహా త్రివిధ దళాల్లో ఆఫీసర్లుగా మహిళలకు అవకాశం కల్పించిన ఘనత మోదీ గారిదే. అందుకే ఆపరేషన్ సింధూర్ లో మహిళా కమాండెంట్ల పాత్ర మీకు తెలిసిందే. కరీంనగర్ జిల్లా పరిపాలనా బాధ్యతలను మహిళ(కలెక్టర్ పమేలా సత్పతి) చేతిలో పెట్టినం. వినూత్న ఆలోచనలతో ప్రజలకు ఉపయోగపడే పనులెన్నో చేస్తున్నారు.

## "స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్" కంపెనీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 28:** కరీంనగర్‌లో యువ పారిశ్రామికవేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపించిన నూతన స్టార్టప్ కంపెనీ "స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్" పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు, డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేయనుంది. ఈ స్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కస్టమర్‌లకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కంపెనీ స్థాపకులు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "కరీంనగర్‌లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్‌లను స్థాపించడం ఎంతో సంతోషకరమన్నారు. స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. . ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 28:** కరీంనగర్ పట్టణం 38వ డివిజన్ లక్ష్మీనగర్ లో దేవసాని (సత్యం)సరస్వతి సత్యనారాయణ కు చెందిన వాటర్ ప్లాంట్ ను బుధవారం రోజున కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు .

## ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం

### - అధ్యక్షులు కారుకూరి సదానందం. .



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**
బెల్లంపల్లి ప్రెస్ క్లబ్( టేకుల బస్తి) సభ్యుల సంక్షేమమే తన ముఖ్య ధ్యేయమని, క్లబ్ అధ్యక్షులు కారుకూరి సదానందం అన్నారు. క్లబ్ ఏర్పాటుచేసి సంవత్సర%శీ% పూర్తి చేసుకొన్న సందర్భంగా మొదటి వార్షికోత్సవాన్ని గురువారం క్లబ్ లో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ క్లబ్ లో సభ్యులుగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే, ధ్యేయంగా పనిచేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని, ప్రజా సమస్యలపై ప్రతి జర్నలిస్టు నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సభ్యుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నానని, జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి సభ్యునికి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని, అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు, తెలిపారు. గత ఏడాది కాలంగా ప్రజా సమస్యలను పత్రికల, మీడియా ద్వారా, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ప్రతి సభ్యునికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ సమీపంలో పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటుపడాలని చెబుతూ, ప్రధాన రోడ్డు మధ్య డివైడర్లలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు సజ్ను షఫీ, కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే, కోశాధికారి కత్తుల నవీన్, తదితర సభ్యులు పాల్గొన్నారు. సభ్యులు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసిన ప్రతి క్లబ్ సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పని చేద్దామని సూచించారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలియజేశారు. భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.

## బుడమేరకు ప్రమాదం లేదు: కలెక్టర్

**విజయవాడ,ఆగస్టు 28( వెలుతురు):**
ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితిపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుడమేరు వద్ద వరద ఏమీ లేదని.. 3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. పరిస్థితి అంతా నియంత్రణలోనే ఉందన్నారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ తెలిపారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్‌లో కురుస్తున్న వర్షాలతో మున్నేరుకు వరద నీటి ప్రవాహం వస్తోంది. దీనివల్ల ఏపీలో ఇబ్బందికర పరిస్థితి లేదు. ప్రకాశం బ్యారేజీ వద్ద మరో గంటలో మొదటి ప్రమాద హెచ్చరికతో 95 గ్రామాలపై ప్రభావం పడుతుంది. వాళ్లకు పునరావాస కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు- చేశాం. కొండ ప్రాంతంలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి. పల్లె నుంచి పట్నం వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని లక్ష్మీశ తెలిపారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

**విజయవాడ,ఆగస్టు 28( వెలుతురు):**



ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వర్షాల నేపథ్యంలో కృష్ణా, గోదావరి, తుంగభద్ర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.

# జిల్లాలోని సమృద్ధిగా యూరియా, ఎరువుల నిల్వలు

### - జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**
జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు ఒక ప్రకటనలో తెలిపారు. రిటైలర్లో బెల్లంపల్లి మండలంలో 17.32 మెట్రిక్ టన్నుల యూరియా, 34.25 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 1.65 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 174.3 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 30.85 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 258.37 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భీమారం మండలంలో 33,525 మెట్రిక్ టన్నుల యూరియా, 31.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 18.75 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 110.85 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 12.6 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 206.825 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. భీమిని మండలంలో 10.935 మెట్రిక్ టన్నుల యూరియా, 1 మెట్రిక్ టన్ను ఎం.ఓ.పి., 72.85 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 84.785 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చెన్నూర్ మండలంలో 41.92 మెట్రిక్ టన్నుల యూరియా, 148.8 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 62.7 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 710.15 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 87.75 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 1051.32 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దండేపల్లి మండలంలో 42.435 మెట్రిక్ టన్నుల యూరియా, 33.55 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 58.2 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 275.4 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 35.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 444.985 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాజీపూర్ మండలంలో 20.295 మెట్రిక్ టన్నుల యూరియా, 10.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 30.45 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 115.375 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 12.5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 188.67 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. జైపూర్ మండలంలో 3.7 మెట్రిక్ టన్నుల యూరియా, 54.65 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 80.65 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 227.325 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 39.8 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 406.125 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జన్నారం మండలంలో 42.55 మెట్రిక్ టన్నుల యూరియా, 26 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 10.8 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 101.4 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 33.3 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 213.755 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కన్నెపల్లి మండలంలో 0.135 మెట్రిక్ టన్నుల యూరియా, 8.4 మెట్రిక్ టన్ను డి.ఎ.పి., 6.9 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 274.95 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 0.5 మెట్రిక్ టన్ను ఎస్.ఎస్.పి. మొత్తంగా 290.885 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. కాసిపేట మండలంలో 10.845 మెట్రిక్ టన్నుల యూరియా, 30.75 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 0.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 116.7 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 2 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 160.845 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కోటపల్లి మండలంలో 12.78 మెట్రిక్ టన్నుల యూరియా, 24.9 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 14.9 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 174 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 226.58 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 53.82 మెట్రిక్ టన్నుల యూరియా, 11.3 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 47.3 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 409.125 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 71.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 590.945 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మండలంలో 44.325 మెట్రిక్ టన్నుల యూరియా, 20.65 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 12 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 89.65 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 7.1 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 173.725 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మందమర్రి మండలంలో 9.945 మెట్రిక్ టన్నుల యూరియా, 13.6 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 10.15 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 94.75 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 7.15 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 135.595 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నస్పూర్ మండలంలో 15.345 మెట్రిక్ టన్నుల యూరియా, 4.3 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 2.15 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 6.2 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 34.395 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నెన్నెల మండలంలో 13.275 మెట్రిక్ టన్నుల యూరియా, 36.15 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 13.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 286.1 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 354.075 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తాండూర్ మండలంలో 1.035 మెట్రిక్ టన్నుల యూరియా, 49.2 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 2.75 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 264 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 13.7 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 330.685 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేమనపల్లి మండలంలో 17.46 మెట్రిక్ టన్నుల యూరియా, 30.25 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 8.1 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 121.95 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 177.76 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిటైలర్ మొత్తం 391.35 మెట్రిక్ టన్నుల యూరియా, 567.85 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 382.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 3625.075 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 365.5 ఎస్.ఎస్.పి. మొత్తంగా 5332.325 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెూల్సేల్గా 12.69 మెట్రిక్ టన్నుల యూరియా, 50 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 389. 7 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 347.6 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 48.5 ఎస్.ఎస్.పి. మొత్తంగా 849.49 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ బఫర్లో 330. 995 మెట్రిక్ టన్నుల యూరియా, 124.35 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 93.35 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 548.695 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కమీషనర్ రిజర్వ్ పూల్లో 300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉ ందని తెలిపారు. జిల్లాలో మొత్తంగా 1035.035 మెట్రిక్ టన్నుల యూరియా, 742.2 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 772.25 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 4066.025 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 414 ఎస్.ఎస్.పి. మొత్తంగా 7029.51 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉందని తెలిపారు.

## విఘ్నాలను తొలగించే వినాయకుని తొలి పూజ

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 28:** హిందువులు చేపట్టి ఏ పనిలోనైన విఘ్నాలను తొలగించే వినాయకునికి తొలి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆదిలాబాద్ లోని వినాయక్ చౌక్ లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ప్రతిష్ఠించిన వినాయకునికి ఎమ్మెల్యే తొలి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో హైదరాబాద్ తర్వాత అంతటి గొప్ప చరిత్ర ఆదిలాబాద్ ఉందని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజలందరినీ చల్లంగా చూసి వారి విఘ్నాలను తొలగించాలని ఆ వినాయకుని వేడుకున్నారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు బొంపల్లి హన్మాండ్లు తో పాటు పలువురు సభ్యులు, బీజేపీ నాయకులు. పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు

### - మెదక్,కామారెడ్డిల్లో వదరల పరిస్థితిపై ఆరా

### - అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్






**హైదరాబాద్,ఆగస్టు 28( వెలుతురు):**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె-లికాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవహిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందించాలన్నారు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహాయకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపించేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

వెలుతురు




# బాహుబలి ది ఎపిక్

## ప్రభాస్, తమన్నాల రోమాన్స్ కట్




రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

## ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క




పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే.. ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు-, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్దంగా ఉంది.




## రామ్‌చరణ్ పెద్దిలో వేయిమంది డ్యాన్సర్లతో షూట్

రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు. జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు- 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు-డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో- డైరెక్టర్, హీరో- హీరోయిన్ కాంబినేషన్లతోపాటు- ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్ మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.

# మిరాయ్

## ట్రైలర్ విడుదల

యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉండనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి. తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా -ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ -ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మొత్తనికి సెపరేట్ ప్రపంచాన్ని చూపిస్తూ మేకర్స్ ఇంప్రెస్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో తేజ సజ్జా మాట్లాడుతూ.. 'నేను పాన్ ఇండియా హీరో కావాలనుకోవడం లేదు. ఎందుకంటే మన తెలుగు ప్రేక్షకుల కోసం మాత్రమే నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. నా సినిమా మిగతా వారికి నచ్చితే అది బోనస్ మాత్రమే. నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆయన చెప్పినట్లు-, ఈ సినిమా పూర్తిగా తెలుగు ప్రేక్షకుల కోసం కట్టు-బడి రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వనుందని అర్థం అవుతుంది.




## మోహన్ లాల్ మూవీ ట్రైలర్ విడుదల

మలయాళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం 'హృదయపూర్వం' . మాళవికా మోహనన్, సంగీత్ ప్రతాప్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం -ట్రైలర్ ను రిలీజ్ చేసింది.



## రాష్ట్ర వ్యాప్తంగా
# ఘనంగా వినాయకచవితి

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు**



**హైదరాబాద్,ఆగస్టు 28( వెలుతురు):**

వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్ధించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గోని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.

# వరద ముంచెత్తడంతో గ్రామాలు ఖాళీ

**- సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు**




**కామారెడ్డి,ఆగస్ట్28( వెలుతురు):**

భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను వరద ముంచెత్తుతోంది. ఈక్రమంలో డోంగ్లి మండలంలోని సిర్పూర్, హాసన్ టాక్లి, పెద్దటాక్లి గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. పొరుగు గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ (సలాబత్ పూర్) ఆంజనేయస్వామి ఆలయంలో తలదాచుకున్నారు. పెద్ద టాక్లీలోని కొన్ని కుటుంబాలు డోంగ్లి మండల కేంద్రానికి వెళ్లాయి. సిర్పూర్‌లో 246, పెద్దటాక్లిలో 190, హాసన్ టాక్లిలో 120 కుటుంబాల వారు తమ ఇళ్లకు తాళాలు వేశారు. పిట్లం మండలం కుర్తి గ్రామం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. నియోజక వర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా జలాశయాల గేట్లు- ఎత్తి వరద నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని అధికారులను కోరారు. ఇళ్లు వదిలి ఆలయాల్లో తలదాచుకున్న వాళ్లతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# వాగు అవతల చిక్కుకున్న పశువుల కాపరి

**- వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్**



**నిర్మల్,ఆగస్ట్28( వెలుతురు):**

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపెల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్, ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు



తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ ఘటన ప్రదేశంలో కలెక్టర్ తో పాటు- జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.

## వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని కాపాడిన ఆర్మీ

**కరీంనగర్,ఆగస్ట్28( వెలుతురు):**

సిరిసిల్ల జిల్లాలో వరదలో చిక్కుకున్న ఐదుగురిని ఆర్మీ సిబ్బంది రక్షించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టుకు అవతలివైపు పశువులను మేపేందుకు బుధవారం ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ఒక్కసారిగా వరద రావడంతో వారంతా అక్కడే చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి రెండు హెలికాప్టర్లను తెప్పించారు. ఈక్రమంలో వరదలో చిక్కుకున్న వారిని గురువారం ఆర్మీ అధికారులు రెండు హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. సహాయక చర్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com